ChimataMusic.com
Patha Patala Parnasala

# ఏదో ఏదో అన్నది.. ఈ మసక వెలుతురు

చిత్రం: ముత్యాల ముగ్గు (1975)

పాడినవారు: రామకృష్ణ

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆరుద్ర

---

పల్లవి:

ఏదో ఏదో అన్నది.. ఈ మసక వెలుతురు

గూటి పడవలో విన్నది.. కొత్త పెళ్ళికూతురు

ఏదో ఏదో అన్నది.. ఈ మసక మసక వెలుతురు

గూటి పడవలో విన్నది.. కొత్త పెళ్ళికూతురు

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

ఒదిగి ఒదిగి కూర్చుంది బిడియ పడే వయ్యారం

ముడుచుకునే కొలది మరీ మిడిసి పడే సింగారం

సోయగాల విందులకై వేయి కనులు కావాలీ!

ఉఉఉ ఊ.. ఉఉఉ ఊ ఊ.. ఏదో ఏదో అన్నది.. ఈ మసక వెలుతురు

గూటి పడవలో విన్నది.. కొత్త పెళ్ళికూతురు

చరణం 2:

నింగిలోని వేలుపులు ఎంత కనికరించారో

నిన్ను నాకు కానుకగా పిలిచి కలిమినొసగేరు

పులకరించు మమతలతో పూల పాన్పు వేసారు!

ఉఉఉ ఊ.. ఉఉఉ ఊ ఊ.. ఏదో ఏదో అన్నది.. ఈ మసక వెలుతురు

గూటి పడవలో విన్నది.. కొత్త పెళ్ళికూతురు